దుర్గామాత.. అభయప్రదాత


పెద్దతోటలోని అమ్మవారి మండపంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


విజయదుర్గామాతను దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అమ్మోరు మండపాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు అలరిస్తున్నాయి.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మహిషాసుర మర్దిని అలంకరణలో శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గామాత


గ్రీన్‌హిల్స్ కాలనీలో అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


ప్రత్యంగిరా దేవాలయంలో పూజల్లో పాల్గొన్న దేవసేన, సినీనటి రజిత


మాతామైదాన్‌లో మహిషాసుర మర్దిని అలంకరణలో విజయదుర్గామాత


కొత్తపేటలో అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్


ఆర్‌కేపురంలో అమ్మవారి పూజలో భక్తులు


వెంకటాద్రి మండపం వద్ద.. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేష్


పోచమ్మ దేవాలయంలోని దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు


గడ్డిఅన్నవర క్షేత్ర సత్యనారాయణ స్వామి ఆలయంలో


అమ్మవారి పూజల్లో పాల్గొన్న వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

మున్సిపల్ సిబ్బందికి ఆర్థిక సాయం

చైతన్యపురి: చైతన్యపురి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగ పురస్కరించుకుని మున్సిపల్ సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేశారు. కాలనీ సంక్షేమ భవనంలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, వాటర్‌వర్క్స్, ఎలక్ట్రికల్ సిబ్బందికి సుమారు 30 మందికి ఆర్థిక సహాయం చేసినట్లు కాలనీ అధ్యక్షుడు మల్లె కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది సేవలు ఎనలేనివన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, శరత్‌కుమార్, రఘునాథరెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

మూసీలో మహిళ మృతదేహం లభ్యం


వెలికితీసిన మహిళ మృతదేహం

చాదర్‌ఘాట్: మూసీ నదిలో గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. శుక్రవారం మధ్యాహ్నం 3.30 సమయంలో బ్రిడ్జిపై నుంచి మూసీ నదిలోకి దూకినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, డీఆర్‌ఎఫ్ సిబ్బంది బోటు సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. ఓల్డ్‌మలక్‌పేట్ శంకర్‌నగర్ ప్రాంతానికి చెందిన మహిళ ఉండొచ్చని కుటుంబ కలహాలతో దూకినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వాటర్‌బోర్డు ఉద్యోగులకు అండగా ఎంప్లాయీస్ యూనియన్



అబిడ్స్: వాటర్‌బోర్డు ఉద్యోగులకు ఎంప్లాయీస్ యూనియన్ అండగా ఉండి వారి సంక్షేమానికి, అభివృద్ధికి రౌండ్ ది క్లాక్ పద్ధతిలో పనిచేస్తుందని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ పేర్కొన్నారు. వాటర్‌బోర్డు పరిధిలో ఉన్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దసరా నవరాత్రుల వేడుకల్లో భాగంగా ఆజాంపురా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అంజయ్య, రాజుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న ఐహెచ్‌ఆర్‌వో చైర్మన్ డాక్టర్ నేమ్‌సింగ్‌ప్రేమి

గోల్కొండ: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నేమ్‌సింగ్ ప్రేమి శుక్రవారం టోలిచౌకీ అక్బర్‌పురాలోని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో జరిగిన మానవ హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘనపై సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. కార్యాలయాలు, గృహ సముదాయాలు తదితర ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘన యద్థేశ్చగా జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘనపై నినదించాల్సిన అవసరం ఉందని అవసరమైతే స్థానికంగా ఉండే మానవ హక్కుల పరిరక్షణ సంఘం వారిని సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన టీఎఫ్‌సీవో పదాధికారులకు ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ చైర్మన్ మహ్మద్ నజీబ్, జైహింద్ సింగ్, జగదీష్‌గౌడ్, రాజేందర్‌కుమార్, మహ్మద్ ఇస్మాయిల్, ఆజామ్ ఆలీ, డాక్టర్ రఫీయుద్దీన్ తదితరులున్నారు.

బడుగుల గొంతుక విమలక్క


విమలక్కకు చీర అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా శుక్రవారం నాగోలులోని ఉప్పల శ్రీనివాస్ గుప్తా నివాసానికి వచ్చిన అరుణోదయ కళాకారిణి విమలక్కకు శ్రీనివాస్–స్వప్న దంపతులు చీర బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆడిపాడి అణగారిన ప్రజల పక్షం నిలబడుతూ నిత్యం బడుగుజీవుల బతుకుల్లో వెలుగులు నింపాలని విమలక్క ఉద్యమిస్తున్న తీరు అభినందనీయం అని కొనియాడారు.

ఇంగ్లాండ్ సదస్సులో నగరవాసి ప్రసంగం


అంతర్జాతీయ సదస్సులో మాట్లాడుతున్న కటకం వినయ్ రాజ్

నాగోలు: బ్యాంకు రుణాలు తీసుకున్న వారు అనేక ఒడిదుడుకులతో నష్టపోయిన వారికి బ్యాంకర్లు మరోసారి అవకాశం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించాలని ఇండియన్ స్టాక్ మార్కెట్ ట్రేడర్ కటకం వినయ్ రాజ్ సూచించారు. ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫోర్డ్ యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ 29వ అంచనా ఆర్థిక మార్కెట్ సదస్సులో కంపెనీలు, వ్యాపారస్తులకు బ్యాంకులు రుణాలు ఇచ్చిన వాటిలో నష్టపోయిన వారిపట్ల వ్యవహరించాల్సిన అంశానికి సంబంధించి సదస్సులో ప్రసంగించారు. ఎల్బీనగర్ ప్రాంతాన్ని చెందిన వినయ్‌రాజ్ ఇంగ్లాడ్‌లో ప్రసంగిచడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ రాజ్ మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేటు, పబ్లిక్ కంపెనీలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని వ్యాపారంలో నష్టాలను ఎదుర్కొని బ్యాంకులకు తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నవారికి మరో అవకాశం ఇస్తే వారు ఆర్థికంగా బలపడడానికి అవకాశం ఉంటుందన్నారు.

బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న హష్మత్ అలీ

చాదర్‌ఘాట్: మలక్‌పేట జలమండలి డివిజన్‌–1 డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా హష్మత్‌అలీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇదే డివిజన్‌లో ఏళ్లుగా పని చేశానని ఈ ప్రాంతం గురించి అవగాహన ఉందన్నారు. డివిజన్‌–1లో ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కిందిస్థాయి అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంహించేది లేదన్నారు.